# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 163
పేజీలు : 08 | వెల: రూ.5/-

మంగళవారం
మార్చి 25, 2025

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




## పేలిన బాంబు

- పగిలిన బస్సు అద్దాలు

8లో..





# ప్రాణాంతక చెట్లను తొలగించండి

- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- పర్యావరణానికి ముప్పుగా మారిన కోనోకార్పస్ మొక్కలు
- పక్షులు కూడా గూళ్లు పెట్టని చెట్లు
- రాష్ట్ర వ్యాప్తంగా 10 కోట్లకు పైగా ఉన్నట్లు అంచనా
- ఏపీలో గతంలోనే వాటిని తొలగించాలంటూ ఆదేశం



పచ్చని చెట్లు.. ప్రగతికి మెట్లు అని పెద్దలు చెప్పారు.. అందుకే ప్రభుత్వాలు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపడుతున్నాయి. పచ్చని చెట్లతో గాలిలో ఆక్సిజన్ శాతం పెరిగి అనారోగ్య సమస్యలు దూరమవుతాయి. ఐతే అన్ని రకాల చెట్లు మనకు మంచి చేస్తాయంటే అది పొరపాటే. కొన్ని చెట్లు మనకు మేలు చేయడానికి బదులు హాని తలపెడతాయి. మానవాళితో పాటు పర్యావరణానికి కూడా ముప్పుగా పరిణమిస్తాయి. తెలంగాణలో విరివిగా పెంచుతున్న అలాంటి ప్రమాదకరమైన మొక్కే కోనో కార్పస్. ఇవి రాష్ట్ర వ్యాప్తంగా 10 కోట్లకు పైగా ఉన్నట్లు అంచనా. అయితే కోనో కార్పస్ చెట్లను తొలగించాలంటూ ఏపీ ప్రభుత్వం గతంలోనే నిర్ణయం తీసుకోవడంతోపాటు ఆ దిశగా చర్యలు చేపట్టింది. మన తెలంగాణ ప్రభుత్వం మాత్రం దీనిపై ఇప్పటికీ మీనమేషాలు లెక్కిస్తోంది. ఇదిలా ఉండగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మంగళవారం అసెంబ్లీ సాక్షిగా ప్రాణాంతకమైన ఆ చెట్లను తొలగించాలంటూ ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించిన కోనోకార్పస్ మొక్కలను తొలగిస్తారో లేదో వేచి చూడాల్సిందే.

– వరంగల్ వాయిస్ ప్రతినిధి



వివరాలు2లో..



8లో..

## నిజాయితీగా పనిచేయండి

- ప్రజల్లో పోలీసుల గౌరవం పెంచండి
- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



2లో..

## ఘనంగా ఎల్లమ్మ బోనాలు



2లో..

## బాలిక కిడ్నాప్ కేసులో.. ఐదుగురికి ఏడు సంవత్సరాల శిక్ష

- తీర్పు చెప్పిన ఎస్సీ, ఎస్టీ కోర్టు జడ్జి ఉన్నం శ్రవణ్

# ప్రాణాంతక చెట్లను.. తొలగించండి



- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- పర్యావరణానికి ముప్పుగా మారిన కోనోకార్పస్ మొక్కలు
- పక్షులు కూడా గూళ్లు పెట్టని చెట్లు
- రాష్ట్ర వ్యాప్తంగా 10 కోట్లకు పైగా ఉన్నట్లు అంచనా
- ఏపీలో గతంలోనే వాటిని తొలగించాలంటూ ఆదేశం

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** శంఖు రూపంలో పచ్చగా, అందంగా, ఆకర్షణీయంగా కనిపిస్తున్న కోనోకార్పస్ మొక్కలు పర్యావరణానికి, ప్రజల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తున్నాయి. మాంగ్రూవ్ మొక్కలుగా పిలిచే వీటిపై గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి అవగాహన లేకపోవడంతో రోడ్ల పక్కన, డివైడర్ల మధ్యలో విరివిగా నాటారు. ఈ చెట్లకు దుబాయ్ చెట్లు అనికూడా పిలుస్తుంటారు. ఇది ప్రధానంగా ఉత్తర అమెరికాలోని ఫ్లోరిడా సముద్రతీర ప్రంతంలో పెరిగే మొక్క. వేగంగాపెరిగే ఈ వృక్షం పచ్చదనాన్ని సంతరించుకుని ఆకర్షణీయంగా కనిపిస్తోంది. అరబ్, మధ్య ప్రాచ్యదేశాల్లో ఎడారినుంచి వచ్చే దుమ్ము, ఇసుక తుపాన్ల నుంచి, వేడి గాలుల నుంచి రక్షణగా ఉండేందుకు ఈ మొక్కలను దిగుమతి చేసుకుని రహదారులు గార్డెనింగ్, కమ్యూనిటీ అవెన్యూ ప్లాంటేషన్లలో విస్తృతంగా పెంచుతున్నారు.

**ఆరోగ్యానికి ముప్పు..**

పచ్చదనం, అందం కోసం పెంచే ఈమొక్కలతో ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోనోకార్పస్ వృక్షాల పుప్పడి అత్యంత ప్రమాదకరమైనదని, కరోనా సోకిన వ్యక్తి శ్వాసకోశ సమస్యలతో ఎలా ఇబ్బంది పడతాడో ఈ చెట్ల నుంచి వచ్చే గాలిని పీల్చేవారు కూడా అంతటి ప్రమాదానికి గురయ్యే అవకాశముందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కోనోకార్పస్ పువ్వుల నుంచి వెలువడే పుప్పొడి వల్ల అలర్జీ, శ్వాసకోశ, ఆస్తమా సమస్యలు వస్తున్నాయని పలు పరిశోధనల్లో తేలింది. వీటి వేర్లు కూడా తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. వేర్లు భూమి లోతుకు పాతుకుపోయి.. మధ్యలో అడ్డు వచ్చే కమ్యూనికేషన్ కేబుల్స్, డ్రైనేజీ లైన్లు, మంచినీటి వ్యవస్థలను ధ్వంసం చేస్తున్నాయి.

**పక్షులు కూడా వాలవు..**

కోనోకార్పస్ మొక్కలో అనేక ఉపజాతులున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉష్ణమండల ప్రాంతాల్లో, తీర ప్రాంతాల్లోని మడ అడవుల్లో ఇవి పెరుగుతాయి. బలమైన ప్రవాహాలను కూడా తట్టుకునేందుకు వీలుగా వీటి వేర్లు బురదనేలల్లోకి అనేక మీటర్ల లోతుకు వెళ్తాయి. తద్వారా చెట్టుకు స్థిరత్వం కలుగుతుంది. వేర్లు లోతుగా వెళ్లడంతో భూగర్భ జలాన్ని ఎక్కువగా వినియోగించుకుంటుంది. దీంతో భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదం ఉంది. కోనోకార్పస్ పుప్పొడిపై సీతాకోకచిలుకలు కూడా వాలవు. మేకలు కూడా దీని ఆకులను తినవు. కీటకాలకు, పక్షులకు కూడా ఎలాంటి ఉపయోగం లేదు. వీటిపై పక్షులు గూళ్లు కూడా పెట్టవు. మొత్తంగా ఈ చెట్టు వల్ల పర్యావరణానికి ఏ రకంగానూ మేలు జరగదు కానీ అనేక దుష్ప్రభావాలు కలగజేస్తోంది.

**ఏపీలో బ్యాన్..**

కోనో కార్పస్ మొక్కలపై ఏపీతో పాటు పలు రాష్ట్రాలు నిషేదం విధించాయి. ఈ మొక్కలను పెంచకూడదంటూ ఆదేశాలు జారీ చేశాయి. ఇప్పటి వరకు ఉన్న చెట్లను కూడా తొలగించాలంటూ పేర్కొన్నాయి. అనేక రాష్ట్ర ప్రభుత్వాలు కోనో కార్పస్ చెట్లను తొలగించే పనిలో పడ్డారు. దీంతో తెలంగాణలో కూడా వీటిని తొలగించాలంటూ గత కొంత కాలంగా పర్యావరణ వేత్తలు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అయినా ప్రభుత్వం పెద్దగా పట్టించుకోవడం లేదు. దీంతో తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అసెంబ్లీ సాక్షిగా ప్రాణాంతకమైన కోనో కార్పస్ చెట్లను తొలగించాలంటూ ప్రభుత్వాన్ని ఆదేశించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారిన కోనో కార్పస్ చెట్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఇంటర్నేషనల్ స్టార్టప్ ఫౌండేషన్‌తో ఎన్ఐటీ ఒప్పందం

- స్టార్టప్‌ల అభివృద్ధే లక్ష్యంగా అడుగులు

**వరంగల్ వాయిస్, నిట్ వరంగల్ :** స్టార్టప్‌ల అభివృద్దే లక్ష్యంగా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ (నిట్), ఇంటర్నేషనల్ స్టార్టప్ ఫౌండేషన్, కర్ణాటక మధ్య మంగళవారం ఎన్ఐటీ వరంగల్ క్యాంపస్‌లో ఒప్పందం జరిగింది. ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి, ఇంటర్నేషనల్ స్టార్టప్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు జేఏ.చౌదరిలు ఈ మేరకు ఎంఓయూపై సంతకం చేసి పరస్పరం మార్పిడి చేసుకున్నారు. ఈ ఒప్పందంలో భాగస్వామ్యంలో భాగంగా, ఇంటర్నేషనల్ స్టార్టప్ ఫౌండేషన్ ఎన్ఐటీ వరంగల్‌లో అభివృద్ధి చెందుతున్న కొత్త ఆవిష్కరణలు, స్టార్టప్‌లను మార్గనిర్దేశం చేసి మద్దతు అందిస్తుంది. ముఖ్యంగా, ఇంటర్నేషనల్ స్టార్టప్ ఫౌండేషన్ చాప్టర్‌ను ఎన్ఐటీ వరంగల్‌లో ప్రారంభిస్తున్నట్లు జేఏ.చౌదరి ప్రకటించారు. ఈ చాప్టర్ స్టార్టప్‌లను పెంపొందించేందుకు, ఈ ప్రాంతంలో ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు మెంటోర్‌షిప్ ప్రోగ్రామ్‌లు, నెట్‌వర్కింగ్ ఈవెంట్స్, ఉద్దమితా వర్క్‌షాప్‌లను నిర్వహించనుందని తెలిపారు. ఈ సందర్భంగా జేఏ.చౌదరి మాట్లాడుతూ, టియర్ II, టియర్ III నగరాల్లో స్టార్టప్ అభివృద్ధికి అపారమైన అవకాశాలు ఉన్నాయని హైలైట్ చేశారని 'వరంగల్ స్టార్టప్ కేంద్రంగా ఎదిగే అపార సామర్థ్యం కలిగి ఉందన్నారు. ఎన్ఐటీ వరంగల్‌తో కలిసి పని చేయడం ద్వారా యువతలో వ్యవస్థాపకతత్వాన్ని పెంపొందించడానికి, ప్రోత్సహించడానికి మేము కట్టుబడి ఉన్నమన్నారు. వరంగల్‌లో స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేసేందుకు, ఈ అద్భుతమైన నగర అభివృద్ధికి మేము తోడ్పాటు అందిస్తాం' అని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి మాట్లాడుతూ, ఇంటర్నేషనల్ స్టార్టప్ ఫౌండేషన్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 'ఈ చాప్టర్ స్థాపన




మా క్యాంపస్‌లో వ్యవస్థాపకత ప్రయత్నాలను మరింత బలోపేతం చేస్తుందని వ్యవస్థాపకత ఒక దేశ అభివృద్ధికి కీలకమైన దోహదం. ఇలాంటి భాగస్వామ్యాల ద్వారా, ఎన్ఐటీ వరంగల్ 'వికసిత్ భారత్' లక్ష్య సాధనలో ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి, యువ ఉద్ధమితలను మద్దతు ఇవ్వడానికి కట్టుబడి ఉంది' అని ఆయన తెలిపారు.

# ఘనంగా ఎల్లమ్మ బోనాలు

**వరంగల్ వాయిస్, రంగసాయిపేట :** రంగసాయిపేటలో మంగళవారం గౌడ కులస్తుల ఇలవేల్పు రేణుక ఎల్లమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా గౌడ కులస్తులు హోలీ పండుగ తర్వాత చివరి వారమైన మంగళవారం ఎల్లమ్మ బోనాలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ప్రతి గౌడ మహిళ నెత్తిపై బోనం ఎత్తుకొని రేణుక ఎల్లమ్మ కరుణించు అంటూ దారి వెంట డబ్బు చప్పుల్లతో గౌడ్ సంఘంలో వెలిసిన రేణుక ఎల్లమ్మ దేవస్థానానికి చేరుకున్నారు. గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారి ఆలయం ముందు బోనాలు పెట్టి నైవేద్యాలు, కానుకలు సమర్పించారు.



మా కుటుంబాన్ని చల్లగా చూడు తల్లి అంటూ వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏడంతస్తుల భవనం ధరించిన మహిళ నృత్యాలు చేస్తూ అందరినీ ఆకట్టుకుంది. బోనాల జాతరను తిలకించేందుకు నలుమూలల ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ కుల సంఘ, గౌడ గీత కార్మిక సహకార సంఘం, కుల సంఘ పెద్దలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బాలిక కిడ్నాప్ కేసులో..

- ఐదుగురికి ఏడు సంవత్సరాల శిక్ష
- తీర్పు చెప్పిన ఎస్సీ, ఎస్టీ కోర్టు జడ్జి ఉన్నం శ్రవణ్

**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** హైదరాబాద్ లో ఏదైనా ఉద్యోగం చేసుకుందామని బస్సెక్కిన బాలికకు చేదు అనుభవం ఎదురైంది. హైదరాబాద్ ఎంజీబీఎస్ బస్టాండ్ లో 10.40 గంటలకు బస్సు దిగిన బాలికను మేమిద్దరం అక్కాచెల్లెల్లం మా పేర్లు రేపిక, రాగిణి అంటూ పరిచయం చేసుకున్నారు. తను దిల్ సుక్ నగర్ వెళ్లాలని వారితో చెప్పగా మేము కూడా అటే వెళ్తున్నామంటూ నమ్మబలికి ఎంజీబీఎస్ లో బస్సు ఎక్కారు. అయితే బాలికను దిల్ సుక్ నగర్ కు కాకుండా హిమాయత్ నగర్ లోని వారి ఇంటికి తీసుకెళ్ళారు. అక్కడ భోజనం చేసినాక దిల్ సుఖ్ నగర్ వెలుదామంటూ మాయ మాటలు చెప్పి తెల్లారి కూడా అక్కడే ఉంచుకున్నారు. అనంతరం వంగపాడుకు చెందిన శివమ్మ వ్యభిచార గృహానికి డబ్బులు తీసుకొని బాలికను విక్రయించారు. మరుసటి రోజు కారు తీసుకొని వచ్చి బాలికను హాసన్ పర్తి మండలం వంగపహాడ్ కు తీసుకొచ్చారు. ఇక్కడే వ్యభిచారం చేయాలంటూ ఒత్తిడి చేయడంతో పాటు బాలికను తీవ్రంగా కొట్టారు. అక్కడే ఉంటున్నట్లు నటించిన బాలిక శివమ్మ కు తెలియకుండా ఇంట్లో నుంచి పారిపోయి దారిన వెళ్లే వారిని లిఫ్టు అడిగి హసన్ పర్తి పోలీస్ స్టేషన్ చేరుకొని ఫిర్యాదు చేయగా వారు కేసు విచారించి నిందితులను ఆరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచారు. దీంతో నింధుతులు రంగారెడ్డి జిల్లాకు చెందిన ముందంగుల చందన, పాకంటి మమత, పీసీ పట్టి అన్వేష్, వరంగల్ జిల్లా గీసుకొండ మండలానికి చెందిన పాకంటి శివమ్మ, హనుమకొండ జిల్లా వంగపహాడ్ కు చెందిన శ్యామారావుకు మంగళవారం సెకండ్ అడిషనల్ ఎస్సీ, ఎస్టీ కోర్టు వరంగల్ జడ్జి ఉన్నం శ్రవణ్ ఏడు సంవత్సరాల జైలు శిక్షతోపాటు జరిమానా విధించినట్లు కోర్ట్ కానిస్టేబుల్ వి.రవీందర్ తెలిపారు. ప్రాసిక్యూటర్ గా సంతోషిని వాదించారు. ప్రస్తుత ఏసీపీ తిరుమల్ కేసు నమోదు చేయగా, హసన్ పర్తి సీఐ చేరాలు కేసును పర్యవేశించి, సాక్షులను ప్రవేశపెట్టారు.

# ఆశాలపై లాఠీచార్జ్‌ని నిరసిస్తూ రాస్తారోకో




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఆశాలకు ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ పిలుపు మేరకు నిన్న హైదరాబాద్ లోని మెడికల్ కమిషనరేట్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాలో ప్రభుత్వం ఆశలపై లాఠీచార్జి చేసి అక్రమంగా అరెస్టు చేసి కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ సీఐటీయూ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పబ్లిక్ గార్డెన్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించి అరగంట పాటు రాస్తారోకో నిర్వహించారు. దీంతో ట్రాఫిక్ పెద్ద ఎత్తున స్తంభించింది. ఆశాల ఐక్యత వర్ధిల్లాలి.. ప్రభుత్వ నిర్బంధం ఆపాలి.. అక్రమ కేసులు ఎత్తివేయాలి.. సీఐటీయూ జిందాబాద్.. ఫిక్స్డ్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆశాలపై లాఠీచార్జి నిర్బంధాన్ని ప్రయోగించడాన్ని సీఐటీయూయాయి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ సీఐటీయూ నాయకులు సిహెచ్ రాజేశ్వరి, ఈ.శోభ, లీల, గొర్రె పుతిలి, రమ, భాగ్య, సంపూర్ణ, స్వప్న, ఎం.కవిత, తారలతో పాటు ఆశాలు పాల్గొన్నారు.

# యువత ఆన్ లైన్ మోసాల బారిన పడొద్దు



## ➲ కేయూ ఎస్సై బి.రవీందర్

**వరంగల్ వాయిస్, కేయూ :** యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా, ఆన్ లైన్, మోసాలు బారిన పడవద్దని కేయూ ఎస్సై బి.రవీందర్ సూచించారు. మంగళవారం జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్స్ ఆదేశాల మేరకు కేయూ పోలీస్ స్టేషన్ పరిధిలోని కిట్స్ కాలేజ్ లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కేయూ ఎస్సై రవీందర్ మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా, ఆన్ లైన్ మోసాలు బారిన పడవద్దని, అలాగే చదువు ప్రాముఖ్యత, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, గురించి వివరించారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, డయల్ 100, షీ టీమ్స్, ఈవ్ టీజింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్, తల్లిదండ్రులు చెప్పిన విధంగా నడుచుకోవాలన్నారు. యువత సైబర్ మోసాల బారిన పడవద్దని, సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి వివరించారు. ఈ సందర్భంగా గంజాయి,గుట్కా, డ్రగ్స్, మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు, దూమపానానికి దూరంగా ఉంటామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కిట్స్ కాలేజ్ యాంటి డ్రగ్స్ కమిటీ అధ్యక్షులు శ్రీధర్, నాగార్జునరెడ్డి, కాలేజీ అధ్యాపక బృందం, బ్లూ కోట్ కానిస్టేబుల్ ఆఫీసర్స్, కళాబృందం ఇంచార్జి ఉమెన్, ఏఎస్సై నాగమణి, సభ్యులు,హెచ్ సీఎస్ విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, పీసీ పూల్ సింగ్,హెచ్ జీ ఎస్ శ్రీనివాస్, విక్రమ్ రాజు, చిరంజీవి, కాలేజ్ స్టూడెంట్స్, తదితరులు మొత్తం 300 మంది పాల్గొన్నారు.

# తై బజార్ వేలం ఖరారు



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండల కేంద్రంలోని అంగడికి సంబంధించిన తైబజార్ వేలంపాట మంగళవారం గ్రామపంచాయతీ ఆవరణలో ప్రత్యేక అధికారి ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. 2025-2026 సంవత్సరానికి గాను వేలంపాట నిర్వహించగా సింకేసి మహేందర్ పది లక్షల ఒక వెయ్యి రెండు వందల రూపాయలకు సీల్డ్ టెండర్ ద్వారా దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాస్, కార్యదర్శి రఘు, కారోబార్ కరుణాకర్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడికి మొబైల్ ఫోన్ అప్పగింత




**వరంగల్ వాయిస్, రేగొండ :** సీఈఐఆర్ అప్లికేషన్ సహాయంతో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ పట్టుకొని బాధితుడికి అప్పగించడం జరిగిందని రేగొండ మహిళా పోలీస్ ఎస్సై దివ్య తెలిపారు. మండల కేంద్రానికి చెందిన మాటేటి సమ్మయ్య గత నెల రోజుల క్రితం వ్యక్తిగత పనుల కోసం రేగొండ నుంచి పరకాల వైపు వెళుతుండగా చెక్ పోస్ట్ దగ్గర ప్రమాదం జరిగి పోను పోయిందని రేగొండ పోలీస్ స్టేషన్ కు రాగా వారి మొబైల్ ఫోన్ ల వివరాలను సీఈఐఆర్ అప్లికేషన్ లో నమోదు చేయగా అట్టి ఫోన్ లో వేరే వ్యక్తి సిమ్ కార్డు వేయడంతో పోలీస్ స్టేషన్ కు అలెర్ట్ మెసేజ్ రావడంతో ఆ మొబైల్ ఫోన్ ను గుర్తించి, బాధితుడికి అప్పగించడం జరిగిందన్నారు. దీంతో మొబైల్ ఫోన్ పోయిన బాధితుడు ఆనందాన్ని వ్యక్తం చేశారు. మొబైల్ ఫోన్ ను గుర్తించడంలో కృషి చేసిన రేగొండ పోలీస్ కానిస్టేబుల్ సాట్ల ప్రవీణ్ ను ఎస్సై అభినందించారు.

# చలి వేంద్రాన్ని ప్రారంభించిన ఎన్పీడీసీఎల్ సీఎండీ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఎన్పీడీసీఎల్ సర్కిల్ ఆవరణలో హోప్‌ఫుల్ హర్ట్స్ సొసైటీ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు కేవీ జాన్సన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా సర్వమత ప్రార్థనల అనంతరం రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి చలి వేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం సీఎండీ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో వెలుగుల జ్యోతిని నింపుతున్నామని, అలాగే ప్రతి ఒక్కరి దాహార్తిని తీర్చడంలో ఎన్పీడీసీఎల్ ఉద్యోగుల కృషి అద్వితీయమని అన్నారు. మానసిక వికలాంగులకు, వృద్ధులకు, అనాథలకు, వితంతులకు సహాయం చేయడంపై హోప్ ఫుల్ హార్ట్ సొసైటీ వారిని ప్రశంసించారు. పేదలకు సేవ చేయాలనే తపన వారిలో మెండుగా ఉండటం, సామాజిక బాధ్యతతో ముందుకు పోవడం అభినందనీయమన్నారు. ప్రతి ఎన్పీడీసీఎల్ ఉద్యోగి విధి నిర్వహణలో టెక్నికల్ గా నైపుణ్యం ఉండటంతో పాటు, సామాజిక బాధ్యతలో కూడా ఎల్లప్పుడూ ముందు ఉంటారని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్క ఉద్యోగి భాగస్వాములు కావాలని మరింత ముందుకు తీసుకువెళ్లడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ ఇంచార్జి డైరెక్టర్లు బి.అశోక్ కుమార్, టి.సదర్ లాల్, వి.తిరుపతి రెడ్డి, టి.మధుసూదన్, సీజీఎంలు రవీంద్రనాథ్, వెంకటరమణ, జీఎంలు వేణు బాబు, హనుమకొండ ఎస్ఈ మధుసూదన్, వరంగల్ ఎస్ఈ గౌతమ్ రెడ్డి, హోప్ ఫుల్ హార్ట్స్ సొసైటీ ప్రతినిధులు పాతిమారెడ్డి, ప్రభాకర్, రఘు, మధుసూదన్ రెడ్డి, కాంతం రాజు, నరేందర్‌పాల్, శ్రీనివాసరావు, రాజనరేందర్, అనిల్, రవీందర్ దేవ్, సమత, బాస్కర్, మురళి, రాజ్‌పాల్, కిరణ్, రఘునందన్, మొహసిన్, దేవేందర్‌రెడ్డి, అక్బర్, అంజాద్, ప్రదీప్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు .

# బీరువా బహుకరణ



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండలంలోని భూర్గుమల్ల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడత శ్రీనివాస్ మండల విద్యావనరుల కేంద్రం (ఎమ్మార్సీ) కార్యాలయానికి కి బీరువాను బహుకరించారు. ఈ సందర్భంగా మండల విద్యా శాఖాధికారి గాయపు లింగారెడ్డి మాట్లాడుతూ బీరువా ను బహుకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. మడత శ్రీనివాస్ మంచి అంకిత భావం గల ఉపాధ్యాయుడని, సామాజిక స్పృహ, సేవ దృక్పథం ఉన్న వ్యక్తి అని అన్నారు. తాను పనిచేసిన ప్రతి పాఠశాలలో విద్యార్థుల శ్రేయస్సు కోసం నిరంతరం పరితపించే వ్యక్తిత్వం గల ఉపాధ్యాయుడని కొనియాడారు. ప్రధానోపాధ్యాయులు పాక రమేష్, ఆచార్య ప్రద్యుమ్న, సంతోష్, ఎమ్మార్సీ సిబ్బంది శిల్ప, జయరాజ్, ప్రవీణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఆశాలపై నిర్బంధాన్ని ఆపాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఈ నెల 24న రాష్ట్ర ప్రభుత్వం తమకు ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఫిక్స్డ్ వేతనం రూ.18 వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎఎన్ఎం ట్రైనింగ్ చేసిన ఆశాలకు పదోన్నతులు కల్పించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని పనిభారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాదు కార్యక్రమానికి బయలుదేరిన ఆశాలను అర్ధరాత్రులు అరెస్టు చేయడం, గృహ నిర్బంధించడాన్ని ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి, వరంగల్ సీఐటీయూ జిల్లా సెక్రటరీ ముక్కెర రామస్వామిలు తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కాసు మాధవి, ముక్కెర రామస్వామి మాట్లాడుతూ ఆశా కార్మికులు ఫిక్స్డ్ వేతనం, పని భద్రత, రిటైర్ మెంట్ బెనిఫిట్స్, పనిభారం తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# న్యాయవాదులకు లైసెన్డ్స్ గన్స్ ఇవ్వాలి

## న్యాయవాది కలకోటి మహేందర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాష్ట్రంలో రోజురోజుకు న్యాయాన్ని రక్షించే న్యాయవాదులపై దాడులు పెరిగిపోతున్నాయని వీటిని అరికట్టడానికి న్యాయవాదులకు లైసెన్సుడు గనులను ఇవ్వాలని న్యాయవాది, అసైన్డ్ భూమి సమితి (ఏబీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ ఏరియాలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ లోని చంపాపేటలో తనతో అక్రమ సంబంధాన్ని పెట్టుకున్న తన ప్రియురాలిని పిలిపించాలని నిందితుడు దస్తగిరి ఎలాంటి తప్పు చేయని న్యాయవాది ఇజ్రాయిల్ ను అతికిరాతకంగా చంపడాన్ని యావత్ సభ్య సమాజానికే సిగ్గుచేటన్నారు. న్యాయవాదిని చంపితే న్యాయాన్ని చంపినట్లేనని, వెంటనే నిందితుడిని ఉరితీయాలన్నారు. ఈ సందర్భంగా న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సంఘటనను పౌరులు, పౌర సమాజం వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షుడు ముంజాల భిక్షపతి గౌడ్, దళిత బహుజన ఫ్రంట్(డీబీఎఫ్)జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఆరేగంటి నాగరాజు, నాయకులు తిప్పారపు రాజు పాల్గొన్నారు.

# కొడవటంచ బ్రహ్మోత్సవాల హుండీ లెక్కింపు



**వరంగల్ వాయిస్, రేగొండ :** ఉమ్మడి రేగొండ మండల కేంద్రంలో అంగరంగా వైభవంగా నిర్వహించిన కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వామివారి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన హుండీలను మంగళవారం లెక్కించారు. మండపంలో భక్తుల సమక్షంలో హుండీలను తెరిచి, వలంటీర్ల సహకారంతో నగదు, బంగారం, వెండి కానుకలను లెక్కించగా దేవస్థానానికి రూ.23,83,940 ఆదాయం వచ్చినట్లు ఆలయ చైర్మన్ ముల్కనూరు భిక్షపతి, ఈఓ ఎస్.మహేష్ తెలిపారు. మిశ్రమ బంగారం 34 గ్రాములు, మిశ్రమ వెండి కి1-500గ్రాములు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ పర్యవేక్షకులు నందం కవిత పరకాల డివిజన్, ధర్మకర్తలు ఎం. శ్రీధర్, ఎం.ఓంకార్, ఎ.రమేష్, ఎం.వేణు, ఎస్.సుదర్శన్, కె.జోగేందర్, ఇల్లి కళావతి-రవి, బి.మల్లయ్య, కె.సాంబయ్య, ఎం.ఐలయ్య, ఎ.సంపత్, గ్రామ పెద్దలు కె.సంపత్ రావు, పి.ఓదెలు, మండలి కొడవటంచ భజన బృందం, నిమ్మల రాజు భజన బృందాలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో రేషన్ కార్డులపై విచారణ



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** ప్రజా పాలనలో, గ్రామ సభలో లబ్ధిదారులు చేసుకున్న దరఖాస్తులను గ్రామపంచాయతీ వారీగా నేటి నుంచి ఈనెల 29 వరకు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టనున్నట్లు తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డిలు తెలిపారు. మంగళవారం ఆయన ఎంపీడీవో కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శులకు కొత్త రేషన్ కార్డులపైన ట్రైనింగ్ ఇచ్చారు. విచారణలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలన్నారు, గ్రామాల వారీగా లబ్ధిదారుల జాబితాతో సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్ స్పెక్టర్, పలు గ్రామాల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి



**వరంగల్ వాయిస్, దామెర :** బీజేపీ మండల అధ్యక్షుడు వేల్పుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కల్పనకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా మండలంలోని అన్ని గ్రామాల అర్హులైన లబ్ధిదారులందరికీ పక్కా ఇండ్లు పంపిణీ చేసి లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని భారతీయ జనతా పార్టీ దామెర మండల శాఖ తరపున వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు, దామెర మాజీ సర్పంచ్ గురిజాల శ్రీరామ్ రెడ్డి, నియోజకవర్గ కో కన్వీనర్ పీపీఎస్ డైరెక్టర్ మాదారపు రతన్ కుమార్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, బీజేవైఎం జిల్లా కోశాధికారి సూర చంద్రర్, వన్ నేషన్ వన్ ఎలక్షన్ కన్వీనర్ కొట్టె రమేష్, కోకన్వీనర్ గండు ముఖేష్, సీనియర్ నాయకులు గువ్వ సాంబయ్య, ఆలేటి పోషాలు, దామెర పృథ్వీరాజ్, శక్తి కేంద్ర ఇంచార్జులు ఎక్కలదేవి రమేష్, గోగుల సమ్మిరెడ్డి, గండు పరుశురాం, బూత్ అధ్యక్షులు బి.రమేష్, చెల్పూరి రాజు, గూడూరు శ్రీనివాస్, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక ఉద్యోగుల సంఘం హ్యాట్రిక్ విజేత డాక్టర్ పుల్లా శ్రీనివాస్

## ఘనంగా సన్మానించిన తోటి ఉద్యోగులు




**వరంగల్ వాయిస్, కేయూ:** కాకతీయ యూనివర్సిటీ సాంకేతిక ఉద్యోగుల సంఘం అధ్యక్ష పదవిని వరుసగా మూడోసారి గెలుచుకున్న డాక్టర్ పుల్లా శ్రీనివాస్ సేవలను కేయూ మాదిగ ఉద్యోగుల సంఘం అధ్యక్షకార్యదర్శులు డాక్టర్ పోడేటి శ్రీనివాస్, డాక్టర్ ఎన్. సుజాతలు ప్రశంసించారు. మంగళవారం కేయూ బయోటెక్నాలజీ విభాగంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ పుల్లా శ్రీనివాస్‌ను పుష్పగుచ్ఛం, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డాక్టర్ పోడేటి శ్రీనివాస్, డాక్టర్ ఎన్. సుజాతలు మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీగా, అలాగే ఆల్ ఇండియా వర్సిటీ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ పుల్లా శ్రీనివాస్, ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. అలాగే భవిష్యత్తులోనూ వర్సిటీ ఉద్యోగులు మరియు ఇతర వర్గాల సంక్షేమం కోసం ఆయన మరింతగా పనిచేస్తారని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కేయూ ఇంజనీరింగ్ కళాశాల సూపరింటెండెంట్ బొల్లేపాక ప్రభాకర్, డాక్టర్ సంగాల ఎఫ్రామ్ రాజ్, బొక్క మొగిలి, గాదె సుమన్, మహర్షి, ఇంద విజయరావు, శోభన్ బాబు, మంద శ్యాం, రణధీర్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు విరాళాలు

**వరంగల్ వాయిస్, గణపురం :** మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఏప్రిల్ 6న నిర్వహించనున్న శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. మండల కేంద్రంలోని బత్తిని శివశంకర్ గౌడ్, జిల్లా కల్లుగీత కార్మిక సంఘ అధ్యక్షులు 25 కేజీల బియ్యాన్ని, లక్ష్మీ క్లాత్ స్టోర్ నిర్వాహకులు 25 కేజీల బియ్యాన్ని, శ్రీలక్ష్మీ గణపతి రైస్ మిల్ నిర్వాహకులు 100 కేజీల బియ్యాన్ని, ములుగు జిల్లాలో ఏఎస్ఐగా పనిచేస్తున్న మంద రమేష్-సువర్ణ దంపతులు రూ.2116లను, అదేవిధంగా దేవాలయంలో ఉన్నటువంటి స్వామివారి రథా పునరుద్ధరణకు హనుమకొండలో నివాసముంటున్న మార్త శ్రీదేవి-సంతోష్ దంపతులు రూ.20,000 ఆలయ కమిటీ అధ్యక్షుడు తాళ్లపల్లి గోవర్ధన గౌడ్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మునుసూరి నరేష్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**వరంగల్ వాయిస్, శాయంపేట:** పోలీసు సిబ్బందితో ఎస్సై శాయంపేట గ్రామంలో పెట్రోలింగ్ చేస్తుండగా శాయంపేట సెంటర్ వద్దకు చేరుకున్న సమయంలో మాందారిపేట వైపు నుంచి ఇసుక లోడుతో వస్తున్న ట్రాక్టర్‌ను ఆపి తనిఖీ చేశారు. ట్రాక్టర్ డ్రైవర్ ఇచ్చంతుల సునీల్ ను ఇసుకకు సంబంధించిన ప్రభుత్వ అనుమతి పత్రాలు ఉన్నాయా అని ప్రశ్నించగా, అతను లేవని తెలిపాడు. దీంతో టీఎస్ 25 బి 1539 నెంబర్ గల ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించి, డ్రైవర్ సునీల్ పై కేసు నమోదు చేయబడింది. ఈ కేసులో శాయంపేట ఎస్సై జె.పరమేశ్వర్ నేతృత్వంలో ఏఎస్సై ఎం.కుమా రస్వామి, హెచ్ సీ కె.రవీందర్, పీసీ ఆర్.సతీష్ పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్ల అరెస్ట్




**వరంగల్ వాయిస్, శాయంపేట :** సోమవారం శాయంపేట పోలీస్ స్టేషన్ ఎస్సై, సిబ్బంది మైలారం గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, నమ్మదగిన సమాచారం మేరకు చల్లా అమరేందర్ ఇంటి ముందు కొందరు వ్యక్తులు పేకాట (మూడుముక్కలాట) ఆడుతున్నారని తెలుసుకున్నారు. అనంతరం, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పేకాట (తీన్ పత్తా) ఆడుతున్న చల్లా అమరేందర్ రెడ్డి, నర్ర కుమారస్వామి, కన్నా చాణక్య, జుపాక మహేందర్, దూదిపాల రామ్ రెడ్డి, జక్కుల కృష్ణమూర్తి లను అరెస్ట్ చేశారు. అరెస్టు సమయంలో వారి వద్ద నుంచి రూ. 17,520 నగదు, 6 సెల్‌ఫోన్‌లు, పేక ముక్కలు స్వాధీనం చేసుకుని, వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. ఈ ఆపరేషన్‌లో శాయంపేట ఎస్సై జె.పరమేశ్వర్ నేతృత్వంలో ఏఎస్సై ఎం.కుమారస్వామి, పీసీలు డి.శ్రీనివాస్, ఎండీ.ఖలీల్, వీఎస్ఎన్ వీ ప్రసాద్, కె.రాజు పాల్గొన్నారు.

# విద్య, ఆవిష్కరణలకు కేంద్రంగా వరంగల్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** విద్య, ఆవిష్కరణలకు కేంద్రంగా వరంగల్ అభివృద్ధి చెందుతోందని వాగ్దేవి కళాశాలల వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు డాక్టర్ సిహెచ్. దేవేందర్ రెడ్డి, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సి.సత్యపాల్ రెడ్డి పేర్కొన్నారు. రేపు విశ్వంభర ఎడ్యుకేషనల్ సొసైటీ వాగ్దేవి బొల్లికుంట క్యాంపస్‌లో ఈ-సమ్మిట్ 6.0ని నిర్వహిస్తోందని తెలిపారు. వ్యవస్థాపకతను ప్రేరేపించడం, ప్రాంతీయ వృద్ధిని ప్రోత్సహించడం, స్థానిక ప్రతిభకు మద్దతు ఇవ్వడం ఈ-సమ్మిట్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమాన్ని SumVN,వాగ్దేవి ఇంక్యుబేషన్, బిజినెస్ యాక్సిలరేటర్ (VIBA) నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమం వాగ్దేవి బొల్లికుంట క్యాంపస్‌లో ప్రత్యక్ష సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలతో ముగుస్తుందని వారు తెలిపారు.

# వినియోగదారులతో సీఎండీ ఫోన్ ఇన్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మంగళవారం విద్యుత్ భవన్ , కార్పొరేట్ కార్యాలయం నుంచి 16 సర్కిళ్ల పరిధిలో నూతనంగా విద్యుత్తు కనెక్షన్ పొందిన గృహ, గృహేతర, వ్యవసాయ, పరిశ్రమ వినియోగదారులతో ఫోన్ లో సంభాషించారు. వారితో ఫోన్ లో మాట్లాడుతూ ఎస్ఓపీ (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్) ప్రకారం నూతన సర్వీసుల మంజూరు జరుగుతున్నదా లేదా, పారదర్శకంగా, నిష్పాక్షికంగా మంజూరు అవుతున్నదా లేదా, అవినీతి రహితంగా సమయానుకూలంగా సర్వీసుల మంజూరు జరుగుతున్నదా లేదా అనే విషయాలను తెలుసుకోవడానికి సీఎండీ నేరుగా ఆయా విద్యుత్ వినియోగదారులతో మాట్లాడటం జరిగింది. ఎలా సిబ్బంది పనిచేస్తున్నారనే విషయాలను సమగ్రంగా అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సర్వీసుల మంజూరు ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా ఎస్ ఓ పి ప్రకారం జరుగుతున్నదని తెలపడం జరిగింది. టైం ప్రకారం విద్యుత్ అధికారులు రిలీజ్ చేస్తున్నారన్నారు . ఎటువంటి ఇబ్బందులు లేవని వినియోగదారులు స్పష్టం చేశారు. మాట్లాడిన వినియోగదారులు వారి ఫీడ్ బ్యాక్ ను సీఎండీతో పంచుకున్నారు . వినియోగదారులు నేరుగా సీఎండీతో మాట్లాడటం సంతోషంగా ఉందన్నారు. ఇలా తరుచుగా వినియోగదారులతో మాట్లాడుతానని సీఎండీ తెలిపారు. వినియోగదారులతో మమేకమై వారికి మరింత మెరుగైన , నాణ్యమైన సేవలు అందించడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని వివరించారు .

# పలుగు, పార పట్టిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

■ ఉపాధి హామీ పనుల క్షేత్ర పరిశీలన



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** ఆయన ఓ జిల్లా పాలనాధికారి.. ప్రజలతో మమేకమవుతూ, ఎందరికో ఆదర్శంగా, నిర్వచనంగా నిలుస్తూ పలుగు, పార చేత పట్టి కూలీలతో కలిసి పని చేశారు. మంగళవారం, జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి గ్రామ శివారులో జరుగుతోన్న ఉపాధి హామీ పథకం కింద ఆర్సీబీ రోడ్డు పనులను పరిశీలించారు. అక్కడ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ స్వయంగా కూలీలతో కలిసి కూలీ పని చేశారు. అలాగే కూలీల సమస్యలు, కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. కూలీల కుటుంబ వివరాలు, ఉపాధి హామీ కూలీ డబ్బులు, పని వేళలు, తదితరాల విషయాలను అడుగుతూ, వారితో హాయిగా ముచ్చటిస్తూ, స్ఫూర్తిని కలిగించారు. ఈ సందర్భంగా ఎంత మంది ఇక్కడ ఈ కూలీ పనులు చేస్తున్నారు? వారి పని వేళలు ఎప్పటివరకు? రోజుకు ఎంత మేర కొలతతో పనులు చేస్తున్నారు? వంటి వివరాలపై ఆరా తీశారు. ఈ మేరకు అధికారులు స్పందిస్తూ.. 143 మంది ఈ కూలీ పనులు చేస్తున్నారన్నారు. ఎండాకాలం దృష్ట్యా వారి పని వేళలు ఉదయం 7 నుంచి 11 వరకు అని అన్నారు. రోజుకు రెండు మీటర్ల వెడల్పు, ఒక మీటరు లోతు కొలతలతో పనులు చేస్తున్నారని వారు కలెక్టర్ కు వివరించారు. అలాగే ఉపాధి హామీ పనులకు సంబంధించిన కొలతల పుస్తకాన్ని, జాబ్ కార్డులను, మాస్టర్ రోల్ ను పర్యవేక్షించి, అన్ని రిజిస్టర్లను స్పష్టంగా నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా నిర్వహించాలని, పనుల పురోగతికి సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా తాగునీరు, నీడ తదితర మౌలిక సదుపాయాల కల్పనపై సంతృప్తి వ్యక్తం చేశారు. వేసవి ప్రభావం ఎక్కువగా ఉన్నందున వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. శరీరం నిర్జలీకరణ (డీ హైడ్రేషన్) కు గురికాకుండా సరిపడా స్వచ్ఛమైన తాగునీరు, ఉత్తేజితులయ్యేందుకు గాను ఓఆర్ఎస్ నీటిని క్రమం తప్పకుండా తాగాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కూలీలకు సూచించారు. అనంతరం కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ లను కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డీఆర్డీఏ వసంత, ఎంపీడీఓ శ్రీనివాస్, ఏపీఎంలు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# భ్రూణ హత్యలతో సమాజ సమతుల్యతకు చేటు



➲ ఆడబిడ్డలు భారం కాదు భరోసా

➲ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ డాక్టర్ అశోక్ పరికిపండ్ల

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఆడపిల్ల అనగానే కొంతమంది గర్భంలోనే పిండాలను చంపుతూ భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారని తద్వారా సమాజంలో ఆడ–మగ నిష్పత్తిలో సమాజ సమతుల్యత దెబ్బ తింటుందని, ఆడబిడ్డలు పుట్టడం కుటుంబానికి భారం కాదని, ఆ కుటుంబాన్ని అభివృద్ధి పరచడంలో భరోసా నింపే ప్రతినిధులను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ డాక్టర్ అశోక్ పరికిపండ్ల పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జగన్ కాలనీలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ అనుమల కవిత ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్ కేసర సౌమ్య శ్రీ అధ్యక్షతన పుట్టబోయే బిడ్డల అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన గర్భిణీల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బాలల సంరక్షణ సమితి సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడారు. ప్రతి సంవత్సరం మార్చి 25న పుట్టబోయే బిడ్డల అంతర్జాతీయ దినోత్సవంగా ప్రపంచమంతా జరుపుకుంటారని, ఇది గర్భ స్రావానికి వ్యతిరేక దినంగా పరిగణించబడే పుట్టబోయే పిండాల జ్ఞాపకార్థం జరుపుతారని తెలిపారు. ఆడపిల్లలను రక్షించడం, ఆడ పిల్లలను చదివించడం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని, బ్రుణ హత్యలు నివారించాలన్నారు. దేశవ్యాప్తంగా హర్యానా రాష్ట్రంలో భ్రూణ హత్యలు అధికమని, తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువగా మన జిల్లాలో అబ్బాయిలు–అమ్మాయిల నిష్పత్తి ప్రతి వెయ్యికి ఎనిమిది వందలు మాత్రమే ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. భ్రూణ హత్యలు నివారించి, బాల్య వివాహాలు జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు. సూపర్ వైజర్లు సత్తుపల్లి వాహిని, దురుశెట్టి పద్మావతి, అనుమల కవితలు మాట్లాడుతూ గర్భాశయంలో ఉన్న పిల్లల ప్రాముఖ్యతను , విలువను ప్రస్తావించడం, గర్భాశయంలో ఉన్న పిల్లలపై జరిగే హింసను ఆపేయడం నేటి ప్రాముఖ్యతని అన్నారు. అనంతరం ఆడపిల్ల లను రక్షిద్దాం –ఆడపిల్లలను చదివిద్దాం అంటూ భ్రూణ హత్యల వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో లెనిన్ నగర్, జగన్ కాలనీ, అంగన్వాడి టీచర్లు కీసర సౌమ్యశ్రీ , స్నేహ బిందులతో పాటు గర్భిణీ స్త్రీలు గుగ్గిళ్ల సుభద్ర, పిన్ని భవాని, నల్ల ధనమ్మ, భేతి పుష్ప, డాకూరి దీపిక, మహమ్మద్ ముంతాజ్, పచ్చుల ప్రియాంక, ఎడ్ల భారతమ్మ, బొమ్మెర వాసవి, గరుడ పెల్లి మల్లిక తదితరులు పాల్గొన్నారు.

# ఒకే దేశం.. ఒకే ఎన్నికపై అవగాహన



**వరంగల్ వాయిస్, పరకాల :** ఒకే దేశం ఒకే ఎన్నికపై మంగళవారం పరకాల పట్టణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ హాజరై మాట్లాడుతూ ఒకే దేశం ఒకే ఎన్నిక విధానంతో దేశానికి చాలా మేలు జరుగుతుందన్నారు. పలుమార్లు ఎన్నికలు నిర్వహించడంతో దేశంపై ఆర్థిక భారం పడడంతో పాటు సమయం వృధా అవుతుందన్నారు. వాటిని తగ్గించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం తేవడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. తరచూ ఎన్నికలు రావడం వలన ఎన్నికల కోడ్ ఉండడంతో ఆయా రాష్ట్రాల అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతుందని తెలిపారు. గతంలో జమిలి ఎన్నికలు అనేవి 1952 నుంచే ఎన్నికలు జరిగినవి ఇందిరాగాంధీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వాలను మార్చి రాష్ట్రపతి పాలన పెట్టడం తద్వారా దేశంలో ప్రతి సంవత్సరం ఏదో ఒక రాష్ట్రంలో ఎలక్షన్స్ జరుగుతున్నాయి. కాబట్టి ఇలాంటి ఇబ్బందులు లేకుండా ఒకే దేశం ఒకే ఎన్నిక ఉంటే దేశం అభివృద్ధి చెందుతుందని భారతీయ జనతా పార్టీ ఆశిస్తుంది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంతి లాల్, బీజేపీ నాయకులు మార్త రాజభద్రయ్య, చందుపట్ల రాజేందర్ రెడ్డి, బెజ్జంకి పూర్ణ చారి, కుక్కల విజయకుమార్, మార్త భిక్షపతి, సంగా పురుషోత్తం, దంచనాల సత్యనారాయణ, మారేడుగొండ భాస్కరాచారి, ఆకుల రాంబాబు, బూత్ అధ్యక్షులు మరాఠి నరసింగరావు, ముత్యాల దేవేందర్, సంఘ నరేష్, ఉడుత చిరంజీవి, బీరం రాజిరెడ్డి, గాజుల రంజిత్, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముస్లింలకు రంజాన్ కానుక

**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఆ గ్రామ ముస్లిం సోదరులకు రంజాన్ కానుకలను నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ముస్లిం సోదరులు అతి పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగకు తెలంగాణ ముఖ్యమంత్రి రంజాన్ కానుకలను ప్రతి ముస్లిం సోదరులకు అందజేస్తున్నారని అందులో భాగంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు ముస్లిం సోదరులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుడ్ల మలహల్రావు, సమన్వయ సమితి నాయకులు పర్నెం మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఈర్ల చిన్ని, కోడెపాక ఐలయ్య, రవీందర్ యాదవ్, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పని ముట్లు



**వరంగల్ వాయిస్, మల్హర్ :** వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను వ్యవసాయ భూమి కలిగిన మహిళా రైతులకు 50శాతం సబ్సిడీపై మండలానికి 14 పరికరాలు మంజూరు అయ్యాయని మండల వ్యవసాయ అధికారి శ్రీజ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో రోటవెటర్స్ 2, కల్టివెటర్/కేజీ వీల్స్/డిస్క్ హర్రో 2, బ్యాటరీ స్ప్రేయర్స్ 5, పవర్ ఆపరేటర్ స్ప్రేయర్స్ 4, బుష్ కట్టర్ 1 మంజూరయ్యాయని పట్టాదార్ పాస్ బుక్ కలిగిన మహిళా రైతులు, పాస్ పోర్ట్ సైజ్ ఫొటో, ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్, ట్రాక్టర్ సంబంధ పరికరాలు కావాల్సిన వారు ట్రాక్టర్ పేపర్స్ జిరాక్స్ కాపీలతో మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు.

# నూతన ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటు



**వరంగల్ వాయిస్, వరంగల్:** వేసవి కాలంలో ప్రజలకు ఎలాంటి విద్యుత్ సమస్యలు కలగకుండా తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ సహకారంతో ముందస్తు చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగా, స్థానికంగా నాలుగు నూతన ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయడం జరిగింది. జ్యోతి కాలనీలో 100 కేవీ కెపాసిటీ ఉన్న ట్రాన్స్ ఫార్మర్ను 160 కేవీకి పెంచడం, రిలయన్స్ స్కూల్ వద్ద 100 కేవీ కెపాసిటీ ఉన్న ట్రాన్స్ ఫార్మర్ను 160 కేవీకి పెంచారు. జేఎస్ఎమ్ స్కూల్ ఎదురుగా 100 కేవీ సామర్థ్యం కలిగిన కొత్త ట్రాన్స్ ఫార్మర్, నాని గార్డెన్ సమీపంలో మరో 100 కేవీ ట్రాన్స్ ఫార్మర్ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు ఏడీ చంద్ర మౌళి, ఏఈ సంపత్, లైన్ మెన్లు సాంబయ్య, రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గం ఎన్నిక



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని జవహర్ కాలనీ ఎస్ వీఎస్ పద్మశాలి పరపతి సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు విచ్చేశారు. 2025–27 సంవత్సరానికి గాను కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఎం.సాంబశివుడు, అధ్యక్షుడిగా డాక్టర్ వి రమేష్, ఉపాధ్యక్షులుగా ఎం.శివ ప్రసాద్, పి.సత్యానందం,ప్రధాన కార్యదర్శి గోరంట్ల రమేష్, కార్యదర్శులు పి.చంద్రమోహన్, పి. వెంకటేశ్వర్లు, దాసరి రాజు, బేతి రమేష్, కోశాధికారి అనుమాండ్ల మనోహర్, ఆడిట్ కమిటీ కన్వీనర్ బి ఇంద్రసేన, సలహాదారులు ఎ.సదానందం, ఎస్.మహాదేవ్, మంచి కట్ల రమేష్, కిట్స్ శ్రీనివాస్ లు ఎన్నికయ్యారు.

# రంజాన్ కిట్స్ అందజేత



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని టీపీసీసీ సోషల్ మీడియా కార్యదర్శి మొహమ్మద్ ముస్తాక్ నేహల్ ఆధ్వర్యంలో సోమవారం 49వ డివిజన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మానస రాంప్రసాద్, సీనియర్ నాయకులు రాజ మల్లా రెడ్డి నిరుపేద ముస్లిం సోదరులకు రంజాన్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు ముందస్తుగా ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పున్నంచందర్ జన్మదిన వేడుకలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పులి రజినీకాంత్ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో సోమవారం 5వ డివిజన్ అధ్యక్షుడు పున్నం చందర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో గోపాలపురం వెంకన్న, భరత్ పురం కిరణ్, 10వ డివిజన్ అధ్యక్షుడు ఖలీల్, కేయూ విద్యార్థి నాయకుడు భైరపాక ప్రశాంత్, రవీందర్, మహేష్, వరుణ్, రఘు, వేడుకల్లో పాల్గొని పున్నం చందర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఎన్‌హెచ్ఆర్సీ వరంగల్ జిల్లా జనరల్ సెక్రెటరీగా అడెపు మధుసూదన్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** జాతీయ మానవ హక్కుల కమిటీ వరంగల్ జిల్లా జనరల్ సెక్రెటరీగా ఆడెపు ఓవర్సీస్ అధినేత డా.అడెపు మధుసూదన్ నియామకమయ్యారు. జాతీయ మానవ హక్కుల కమిటీ చైర్మన్ డాక్టర్ మహమ్మద్ యాసిన్, రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బాల్నే లక్ష్మి, వరంగల్ జిల్లా చైర్మన్ గంగుల అశోక్ ఆధ్వర్యంలో మంగళవారం వరంగల్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లాకు జనరల్ సెక్రెటరీగా డా.అడెపు మధుసుదన్ ని నియమించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన జనరల్ సెక్రటరీ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ హెచ్ఆర్సీ సంస్థలో సభ్యుడిగా ఎల్లప్పుడూ రాష్ట్ర చైర్మన్, జిల్లా చైర్మన్లకు సహకరిస్తామని, సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తానన్నారు.

## వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### డాక్టర్ ఎం.యశస్విని



**వరంగల్ వాయిస్, వరంగల్ :** అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ (పీపీ యూనిట్) ఆధ్వర్యంలో వరంగల్ ఆటోనగర్ లోని జువెనైల్ వెల్ఫేర్ కరెక్షన్ సర్వీస్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ స్ట్రీట్ చిల్డ్రన్స్ లో డాక్టర్.ఎం.యశస్విని మెడికల్ క్యాంపు నిర్వహించి వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.యశస్విని విద్యార్థులందరికి మెడికల్ చెకప్ చేశారు. డాక్టర్ యశస్విని మాట్లాడుతూ వ్యాధులు ప్రబలకుండా చూసుకోవాలి, వేడి ఆహారం తీసుకోవాలని, ముఖ్యంగా గుడ్లు, పాలు, బ్రెడ్ మొదలైనవి తీసుకుంటే ఆరోగ్యం ఉంటుందని స్టూడెంట్స్ కు తగు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సూపరిండెంట్ శ్రీదేవి, ఎంజీఎం (పీపీ యూనిట్) హెచ్.వీ నర్మద, రామ రాజేష్ ఖన్నా, ఆశా కార్యకర్త నాగమణి తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఎఫ్ఐ మహాసభలను జయప్రదం చేయండి

■ జిల్లా ఉపాధ్యక్షుడు లవ కుమార్




**వరంగల్ వాయిస్, రఘునాథ పల్లి :** ఈనెల 27న జనగామ పట్టణ కేంద్రంలో జరుగుతున్న ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు లవ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం రఘునాథపల్లి మండల కేంద్రంలో వెల్ది మోడల్ స్కూల్లో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షుడు పొదల లావకుమార్ హాజరై మాట్లాడుతూ జనగామ జిల్లా విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క అని అన్నారు. జనగామ జిల్లా వ్యాప్తంగా విద్యార్థి సమస్యల మీద అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల సమస్యల పరిష్కారం కోసం సైకిల్ యాత్ర జనగామ జిల్లా మొత్తం నిర్వహించి స్థానిక కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నాలు నిర్వహించారు. అదేవిధంగా సంక్షేమ హాస్టళ్ల కోసం కేజీబీవీల కోసం మోడల్ హాస్టల్ లో కోసం మెస్ కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని ఎన్నో పోరాటాలు నిర్వహించారని అన్నారు. అదేవిధంగా అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని స్థానిక జనగామ డిపో ముందు ధర్నాలు చేశారని పేర్కొన్నారు. విద్యార్థి సమస్యల మీద ఎస్ఎఫ్ఐ ఎప్పుడు ముందుండి పోరాడుతుందన్నారు. స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్ లో ఉన్న బకాయిలు విడుదల చేయాలని కలెక్టరేట్ ముందు ధర్నా, రోడ్లమీద నిరసనలు వ్యక్తం చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా భవిష్యత్తు ఉద్యమాల కోసం ఒక కార్యాచరణ ఏర్పరచుకోవడానికి జనగామ జిల్లా మహాసభలు జరుపుకొని కార్యదర్శి వర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి, విద్యార్థులు మేధావులు ఈ మహాసభలకు తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రఘునాథ మండల నాయకులు బాసకర్ల మనిత్ రాజ్, ప్రవీణ్, వరుణ్, జంపన్న, రమేష్ పాల్గొన్నారు.

## పిల్లలకు పౌష్టికాహారం అందించాలి



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం, నిత్యావసర వస్తువులను వెంటనే అందించాలని కార్పొరేటర్ మరుపల్లి రవి ఆదేశించారు. 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్లి రవి కామినిపెంటలోని అంగన్వాడి సెంటర్-2ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అంగన్వాడి కేంద్రంలో అందజేయాల్సిన పౌష్టికాహారం, నిత్యావసర వస్తువుల పంపిణీపై సమీక్షించారు. లబ్ధిదారులతో మాట్లాడి, అంగన్వాడి సేవల నిర్వహణ గురించి వివరంగా తెలుసుకున్నారు. లబ్ధిదారులు తమ సమస్యలను వ్యక్తపరిచారు. అందజేస్తున్న కోడిగుడ్లు పరిమాణంలో చిన్నగా ఉండటమే కాక, కొన్నిసార్లు కాలం చెల్లిన గుడ్లను ఇస్తున్నారని తెలిపారు. దీంతో అవి కుళ్లిపోయి, ఉపయోగించలేక పారవేస్తున్నామని వాపోయారు. కార్పొరేటర్ మరుపల్లి రవి స్పందిస్తూ, ప్రభుత్వం అందజేస్తున్న బాలామృతంలోని పోషక విలువల గురించి అవగాహన కల్పించారు. అలాగే, ప్రతి నెలా నిర్వహించే వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులను కోరారు. అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం అక్కడి పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ గండ్రాతి మణిమాల, ఆయా పిన్న మాధవి పాల్గొన్నారు.

## జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ తప్పని సరిగా పనికి రావాలి

### మండల అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు



**వరంగల్ వాయిస్, పరకాల :** మండల పరిధిలోని వెల్లంపల్లి గ్రామంలో జరుగుతున్న కొత్త ఆహార భద్రత కార్డుల పర్యవేక్షణ కోసం వెళ్లి పరకాలకు వెళ్లు దారిలో మిర్చి ఏరడానికి వెళ్లి వస్తున్న కూలీలను ఆపి వారికి ఈ నెల 31న ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున వంద పని దినాలు పూర్తి అవుతుంది కాబట్టి, జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ పనికి రావాలని మండల అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు సూచించారు. ప్రభుత్వం ఏ పథకం ప్రవేశపెట్టినా ప్రజల మేలు కోసమేనని ఒక కుటుంబానికి 100 రోజులు పని చేస్తే రోజుకు మూడు వందల చొప్పున ముప్పై వేలు వస్తాయని, మిగతా రోజులు వేరే పని చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. అలాగే కనీసం 20 రోజులు పని చేస్తే ఆత్మీయ భరోసా కింద రూ.12000 వస్తాయన్నారు. కాబట్టి జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ తప్పని సరిగా ఉపాధి హామీ పనికి రావాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి .శ్రీనివాస్, కారోబార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విజ్ఞాన గణిత శాస్త్రవేత్త విద్యార్థులతో ఇంటరాక్షన్



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** డోర్నకల్ మండలం కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పీఎంశ్రీ పథకంలో భాగంగా విద్యార్థులకు యువ విజ్ఞాన శాస్త్ర, గణిత శాస్త్రవేత్తలతో ఇంటరాక్షన్ మీటింగ్ ప్రధానోపాధ్యాయులు నరసింహారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో తమ విద్యార్థులందరూ రాణించాలని టీచర్లైన తమంత కోరుకుంటున్నామని ఇందులో భాగంగా విద్యార్థులలో గణితం, సైన్సులో అత్యున్నత ప్రతిభా పాటవాలు ప్రదర్శిస్తున్న 75 మందికి ప్రత్యేక శిక్షణ, నూతన ఆవిష్కరణలకు రూపకల్పన చేయడం కోసం కార్యక్రమాన్ని నిర్వహించినట్లుగా తెలిపారు. భౌతిక శాస్త్రంలో చేపట్టే పరిశోధనలపై సీనియర్ ఉపాధ్యాయులు శంకర్, జీవ శాస్త్రంలో అనేక ఆవిష్కరణలకు అవకాశం ఉందని వసంత రాణి, గణిత శాస్త్రం గొప్పదనం, సైన్సుతో అది ఎలా ముడిపడిందో టీచర్లు అమీనా బీ వివరించారు. సీనియర్ ఉపాధ్యాయులు ఎన్ అప్పిరెడ్డి సందేశం ఇచ్చారు. 9వ తరగతి విద్యార్థిని జాస్మిన్ పాఠశాలకు ఇన్ స్పైర్ అవార్డు రావటంతో ప్రశంసా పత్రం, పది వేల నగదుతో పాటు గైడ్ టీచర్ వసంతను అభినందించారు. సమావేశంలో మంజులత, గ్రెసెమ్మ, రమేష్, సాయెబ్ అలీ, వెంకటేశ్వర్లు, శ్యామల మాలతి పాల్గొన్నారు.

## మహిళా సాధికారతపై అవగాహన సదస్సు



**వరంగల్ వాయిస్ , మల్హార్ :** మండలంలోని తాడిచెర్ల జడ్పీ హైస్కూల్, మల్లారం అంగన్వాడి సెంటర్ లో మంగళవారం బాలల హక్కులు, మహిళ చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని ఐసీడీఎస్, మహిళా సాధికారత కేంద్రం, సఖి కేంద్రం వారి ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుకన్య సమృద్ధి యోజన, భేటీ బచావో బేటి పడావో, మిషన్ వాత్సల్య, చైల్డ్ హెల్ప్ లైన్, బాల్యవివాహాల నిర్మూలన వంటి పలు చట్టాలను వివరిస్తూ, మహిళలు సాధికారతను సాధించుటకు సంపూర్ణంగా అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ భాగ్యలక్ష్మి, మహిళా సాధికారత మిషన్ ఇంచార్జి కోఆర్డినేటర్ అనూష, జెండర్ స్పెషలిస్ట్ మమత, సఖి కేంద్రం ఇంచార్జి సరిత, అంగన్వాడీ టీచర్స్, కిశోర బాలికలు, గర్భిణీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆ హీరోతో నటించడం ఎంతో అదృష్టం



తమిళంలో అగ్ర హీరోల సరసన నటించి ప్రతిభావంతురాలైన నటిగా పేరు తెచ్చుకుంది మాళవిక మోహనన్. ఈ భామ తెలుగులో ప్రభాస్ సరసన 'రాజాసాబ్' చిత్రంలో కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటిం గ్ సందర్భంగా ప్రభాస్ మంచితనం, సహృదయతకు తాను ఫిదా అయిపోయానని, ముఖ్యంగా ఆయన ఇంటి నుంచి తీసుకొచ్చే ఫుడ్ అద్భుతమని గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ప్రభాస్‌ను పొగడ్తల్లో ముంచెత్తింది భామ. తాజాగా మరోసారి ప్రభాస్ గురించి మాట్లాడిరది. ప్రభాస్ వంటి గ్రేట్ పర్సన్‌తో నటించడం తన అదృష్టమని, తన కెరీర్‌లోనే మైలురాయిలా నిలిచే చిత్రమవుతుందని ఆమె ఆనందం వ్యక్తం చేసింది. 'నిజంగా ఈ సినిమా ఛాన్స్ రావడం లక్కీగా ఫీలవుతున్నా. షూటింగ్ అంతా సరదాగా సాగిపోతున్నది. ప్రభాస్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడానికి మించిన ఆనందం ఏముంటుంది? ఈ సినిమాను జీవితాంతం గుర్తుంచుకుంటా' అని ఆనందం వ్యక్తం చేసింది మాళవిక మోహనన్. హారర్ కామెడీ థ్రిల్లర్‌గా రూపొందిన 'రాజా సాబ్' ఈ వేసవిలో ప్రేక్షకుల ముందుకురానుంది.



# వార్నర్‌కు శ్రీలీల క్లాసులు

ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్‌కు తెలుగు క్లాసులు తీసుకున్నారు నటులు నితిన్, శ్రీలీల. వీరిద్దరు జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'రాబిన్‌హుడ్'. ఈ సినిమాకు వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తుండగా.. మైత్రీ మువీ మేకర్స్ నిర్మిస్తుంది. వెన్నెల కిషోర్, రాజేంద్ర ప్రసాద్, డేవిడ్ వార్నర్, తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ మూవీ ప్రీ రిలీజ్ వేడుకను ఇటీవల హైదారాబాద్‌లో నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ వేడుకకు క్రికెటర్ డేవిడ్ వార్నర్ ముఖ్య అతిథిగా వచ్చి సినిమా విజయవంతం కావాలని కోరుకోవడంతో పాటు తెలుగులో మాట్లాడి అందరిని అలరించారు. అయితే డేవిడ్ తెలుగులో మాట్లాడటానికి నితిన్, శ్రీలీల ఏ విధంగా సాయం చేశారో చూపిస్తూ.. ఒక ఫన్నీ వీడియోను విడుదల చేసింది చిత్రబృందం. తెలుగు నేర్చుకుంటున్న డేవిడ్ వీడియోను మీరు చూసేయండి.


# ప్రభాస్ కార్ కలెక్షన్ చూస్తే మతిపోవాల్సిందే

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్.. ప్రస్తుతం రాజాసాబ్ చిత్రీకరణలో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. హారర్ కామెడీ డ్రామాగా రాబోతున్న ఈ మూవీలో ప్రభాస్ సరికొత్త పాత్రలో కనిపిస్తుండడంతో ఈ సినిమాను ఎప్పుడెప్పుడు చూద్దామా అని తెగ వెయిట్ చేస్తున్నారు ఫ్యాన్స్. త్వరలోనే ఈ సినిమా అడియన్స్ ముందుకు రానుంది. అలాగే తన కొత్త ప్రాజెక్ట్స్ పై ఫోకస్ పెట్టాడు డార్లింగ్. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం ప్రభాస్ లైఫ్ స్టైల్, కార్ కలెక్షన్, రెమ్యునరేషన్ గురించి సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. ప్రభాస్ ప్రస్తుతం ఒక్కో సినిమాకు రూ.100 కోట్లకు పైగా పారితోషికం తీసుకుంటున్నాడు. నివేదికల ప్రకారం డార్లింగ్ ఆస్తి రూ.240 కోట్లకు పైగా ఉంటుందట. ఇక ఒక్కో బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌కు దాదాపు రూ.2 కోట్లు తీసుకుంటాడని సమాచారం. అంతేకాకుండా ప్రభాస్ వద్ద కార్ కలెక్షన్ చూస్తే దిమ్మతిరిగిపోద్ది. ప్రస్తుతం డార్లింగ్ వద్ద రోల్స్ రాయిస్ ఫాంటమ్ కారు ఉంది. ఈ కారు విలువ రూ.8 కోట్లు. ఇండస్ట్రీలో అక్షయ్ కుమార్, షారుఖ్ ఖాన్, అమితాబ్ బచ్చన్ వద్ద మాత్రమే ఈ కారు ఉందట. అలాగే డార్లింగ్ దగ్గర రూ.2.08 కోట్ల విలువైన జాగ్వార్ %శజీR% కారు సైతం ఉంది. అలాగే రూ.1 కోటి విలువైన రేంజ్ రోవర్ స్పోర్ట్స్ కారుతోపాటు.. డార్లింగ్ గ్యారేజీలో లాంబోర్గినీ అవెంటడోర్ రోడ్ స్టర్ కారు ఉంది. దీని విలువ రూ.6 కోట్లు ఉంటుంది. అలాగే రూ.68 లక్షల విలువైన %దీవీఔ శ%3 ఉన్నాయి. ప్రస్తుతం రాజాసాబ్ సినిమాతోపాటు డైరెక్టర్ హను రాఘవపూడి డైరెక్షన్ లో ఒక సినిమా.. సలార్ 2 చిత్రాల్లో నటిస్తున్నాడు డార్లింగ్.



# క్రేజీ ఫొటోలను షేర్ చేసిన షాలిని

షాలిని పాండే తెలుగు, తమిళం, హిందీ సినిమాల్లో నటించి మెప్పించింది. ఈ బ్యూటీ 1993 సెప్టెంబర్ 23న మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జన్మించింది. జబల్‌పూర్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల నుంచి ఇంజనీరింగ్ పూర్తి చేసిన షాలిని, చిన్నప్పటి నుంచి నటనపై ఆసక్తితో సినిమాల్లోకి వచ్చింది. ఇంజనీరింగ్ చదువుతున్న రెండవ సంవత్సరం నుంచే ఆమె నాటకాల్లో నటించడం ప్రారంభించింది. షాలిని పాండే 2017లో విజయ్ దేవరకొండ నటించిన తెలుగు చిత్రం అర్జున్ రెడ్డి ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఈ చిత్రంలో ఆమె ప్రీతి అనే పాత్రలో నటించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమా భారీ విజయం సాధించడంతో షాలినికి విశేష గుర్తింపు లభించింది. తెలుగు మాట్లాడడం రానప్పటికీ, ఈ చిత్రంలో తన పాత్రకు ఆమె స్వయంగా డబ్బింగ్ చెప్పుకుంది. అర్జున్ రెడ్డి తర్వాత షాలిని తెలుగులో మహానటి, 118, ఇద్దరి లోకం ఒకటే, నిశ్శబ్దం వంటి చిత్రాల్లో నటించింది. ఆమె తమిళ సినిమా 100% కాదల్ లో కూడా కనిపించింది. హిందీలో జయేష్‌భాయ్ జోర్దార్, మహారాజ్ చిత్రాలతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. మహారాజ్ చిత్రంలో ఆమె నటన, ముఖ్యంగా రొమాంటిక్ సన్నివేశాల్లో ఆమె నటన ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే షాలిని. రెగ్యులర్ గా తన గ్లామరస్ ఫోటోలను పంచుకుంటూ ఉంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ కొన్ని క్రేజీ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి.





# ఛాంపియన్లకు సత్కారం

◆ బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జేఎన్ఎస్ లో నిర్వహణ

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** భారత మాస్టర్స్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గడ్డం కేశవ మూర్తి, కొత్తగట్టు సుధాకర్ లను మంగళవారం జేఎన్ఐఎస్ క్రీడా ప్రాంగణంలో ఘనంగా సన్మానించారు. టీబీఏ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించి వీరిని శాలువాతో సత్కరించారు. గోవాలో జరిగిన 47వ భారత మాస్టర్స్ (వెటరన్) విభాగం 55 ప్లస్ లో కేశవమూర్తి, సుధాకర్ గుజరాత్, రాజస్థాన్, జార్ఖండ్ జట్టు క్రీడాకారులను ఓడించి జేఎన్ఐఎస్ కు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చారని కొనియాడారు. కోచ్ కూరపాటి రమేష్ ప్రోత్సాహంతో, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో వీరు ఈ ఘనతను సాధించారు. ఈ జాతీయ క్రీడల్లో పాల్గొన్న కోరిక విజయ్ కుమార్, సుద్దాల సంపత్, కోమాకుల మధుకర్, పీచు రాజిరెడ్డి, కోట రమణారెడ్డి, కొలుగూరి ప్రభాకర్ రావు, పూజారి విజయ్ కుమార్, రాజు ప్రసాద్, వీసం మహేందర్ రెడ్డి, లకావత్ తిరుపతిలను కూడా ఘనంగా సన్మానించారు. వచ్చే ఏడాది మార్చిలో జమ్మూ కాశ్మీర్ లో జరుగనున్న 48 వ జాతీయస్థాయి షటిల్ పోటీల్లో మన క్రీడాకారులంతా పతకాలు సాధించాలని టీబీఏ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆకాంక్షించారు. కన్నుల పండువగా జరిగిన ఈ కార్యక్రమంలో వైవి రాజేందర్, అరుణ్, విక్రమ్ రెడ్డి, తౌటమ్ సంతోష్, దేవేందర్ రెడ్డి, జీవన్ కుమార్, శ్రీను, కృష్ణ, చల్ల రాజు, ఎస్సై సురేష్, వేణు, విపిన్, రమణాచారి, శశికాంత్, వేణు, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# సేంద్రియ పద్ధతుల్లో సాగుచేయాలి

◆ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి
◆ కిసాన్ మేళా ప్రారంభం

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** రైతులు సేంద్రియ పద్ధతుల్లో పంటలు సాగుచేయాలని రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా రంగశాయిపేట ప్రాంతంలో వ్యవసాయ శాఖ ఆధ్వరంలో రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తిదారుల సంఘాల మేళ-2025 మంగళవారం ప్రారంభమైంది. మూడు రోజులపాటు జరిగే కిసాన్ మేళాలో రైతులు ఉత్పత్తి చేసే ఉత్పత్తుల ప్రదర్శన నిర్వహించనున్నారు. ఈ మేళాను వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు కెవిఎన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, కమిషన్, వ్యవసాయ శాఖ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా కోదండరెడ్డి మాట్లాడుతూ పంట ఉత్పత్తులను మార్కెటింగ్ చేసి ఉపాధి అవకాశాలు పెంచుకోవాలన్నారు. తెలంగాణాలో మొదటిసారిగా ఎఫ్ పీఓ మేళాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మేళాలో స్టాల్స్ ను చూస్తే చాలా సంతోషంగా ఉందన్నారు. ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వాతావరణం ఇప్పుడు కనిపిస్తుందన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోదండరెడ్డి కోరారు.

# నిజాయితీగా పనిచేయండి

◆ ప్రజల్లో పోలీసుల గౌరవం పెంచండి
◆ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**వరంగల్ వాయిస్, క్రైం :** పోలీసుల గౌరవ, మర్యాదలు పెంచేలా నిజాయితీగా పనిచేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సూచించారు. వరంగల్ సీపీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి మంగళవారం ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ ను ఆయన సందర్శించారు. తొలుత స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు, వాటి కంట్రోల్ రూం పనితీరును పరిశీలించారు. స్టేషన్‌లోని వివిధ రికార్డు గదులను, పలు రికార్డులను తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలో ఏలాంటి నేరాలు జరుగుతున్నాయి, ఎంత మంది రౌడీ షీటర్లు ఉన్నారు, రోజు ప్రమాదాల సంఖ్య, పోలీస్ స్టేషన్ పరిధి, స్టేషన్ సిబ్బంది మొదలైన వివరాలను ఇన్ స్పెక్టర్ సంతోష్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా నిజాయితీగా పనిచేయాలన్నారు. ఫిర్యాదులుపై వేగంగా స్పందించాలని సూచించారు. పోలీస్ కమిషనర్ వెంట ఈస్ట్‌జోన్ డీసీపీ అంకిత్ కుమార్, ఏసీపీ సతీష్‌బాబు పాల్గొన్నారు.

## దామెర పోలీస్ స్టేషన్..

దామెర పోలీస్ స్టేషన్‌ను వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించడంతో పాటు పోలీస్ స్టేషన్ రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నెలకోసారి రౌడీ షీటర్లతో పాటు అనుమానిత వ్యక్తుల ఇండ్లను సందర్శించాలన్నారు. మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపై ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పోలీస్ కమిషనర్ వెంట ఈస్ట్‌జోన్ డీసీపీ అంకిత్‌కుమార్, ఏఎస్పీ మనన్‌భట్, పరకాల ఏసీపీ సతీష్‌బాబు, దామెర స్టేషన్ ఎస్ హెచ్ఓ తదితరులు పాల్గొన్నారు.

## కంఠాత్మకూర్‌లో పోలీస్ చెక్‌పోస్ట్..

అక్రమ ఇసుక రవాణాను కట్టడి చేసేందుకు ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కంఠాత్మకూర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్టును వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ డీసీపీ అంకిత్‌కుమార్‌తో కలిసి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా చెక్‌పోస్టులో విధులు, సిబ్బంది వివారాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చెక్‌పోస్టు సిబ్బంది తనిఖీ తీరును సీపీ ఎదుట ప్రత్యక్షంగా ప్రదర్శించారు

## కటాక్ష పూర్ చెక్‌పోస్ట్..

ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కటాక్షపూర్ లో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్టును సీపీ సన్‌ప్రీత్ సింగ్ డీసీపీ అంకిత్‌కుమార్‌తో కలిసి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా చెక్‌పోస్టులో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివారాలను అడిగి తెలుసుకున్నారు. రోజు ఎన్ని వాహనాలు తనిఖీ చేస్తున్నారు..అనుమతులు ఉన్న ఇసుక వాహనాలను ఏవిధంగా తనిఖీ చేస్తున్నారంటూ చెక్‌పోస్ట్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

# ఏకాగ్రతతో చదవాలి.. అనుకున్న లక్ష్యం చేరాలి

◆ హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** లక్ష్య సాధనకు ఏకాగ్రత, పట్టుదలతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ స్టడీ సర్కిల్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో సంబంధిత శాఖ అధికారులతో కలెక్టర్ సమావేశమై స్టడీ సర్కిల్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టడీ సర్కిల్ లోని విద్యార్థుల డార్మెట్రీ, లైబ్రరీ, డైనింగ్ హాల్, వంట గదిని కలెక్టర్ పరిశీలించారు. స్టడీ సర్కిల్ ఉద్యోగార్థులకు 75 రోజుల పాటు చేపట్టిన ఉచిత శిక్షణా తరగతులకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మొదటి సారి పోటీ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు అనుసరించాల్సిన వ్యూహంపై కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎప్పుడు శ్రమపై దృష్టి పెట్టాలని, ఖచ్చితంగా ఫలితం వస్తుందని తెలిపారు. సిలబస్‌ను అనుసరించాలని కలెక్టర్ అన్నారు. తమకు తెలిసిన విషయాలు ఒకరినొకరు పంచుకోవాలని ఆమె సూచించారు. ఇంటిని, చదువును బ్యాలన్స్ చేసుకోవాలన్నారు. నిరాశ, నిస్పృహలకు లోనుకావద్దని, ఆశావాహ దృక్పథంతో ముందుకు వెళ్లాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల సాధిన 3, 6 నెలలలో పూర్తయ్యేవి కావని, నిరంతర ప్రక్రియకు సిద్ధమై ఉండాలన్నారు. మొదటి సారి సాధించలేకపోయిన రెండు, మూడో సారి ప్రయత్నం చేస్తూనే ఉండాలన్నారు. 75 రోజుల పాటు శిక్షణ పూర్తయినప్పటికి స్టడీ సర్కిల్ శిక్షణ సిబ్బందితో ఎల్లప్పుడు తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని, నోటిఫికేషన్‌లపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండానలన్నారు. శిక్షణ కేంద్రం నుంచి తమ ఇండ్లకు వెళ్లినప్పటికి బ్యాచ్‌లో ఉన్న విద్యార్థులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి అప్‌డేట్ సమాచారం అందించడం జరుగుతుందన్నారు. పరిస్థితులు లక్ష్య సాధనకు అడ్డంకులు కావని, అవకాశాలను విజయాలుగా మలచుకోవాలని అన్నారు. మానసికంగా ధృడంగా ఉండాలని, సమస్యలకు ఆందోళన చెందకుండా, పరిష్కారానికి యోచన చేయాలన్నారు. ఉద్యోగార్థుల సందేహాలు, అనుసరించాల్సిన విధి విధానలపై విద్యార్థులకు కలెక్టర్ నివృత్తి చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట డీటీడీఓ ప్రేమకళా, ఏసీఎం సారయ్య దొర, ట్రైబల్ వెల్ఫేర్ స్టడీ సర్కిల్ ప్రిన్సిపల్ లింగాల శ్రీరాములు, తదితరులు ఉన్నారు.

# పేలిన బాంబు ..

**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరం నడిబొడ్డున మంగళవారం బాంబు పేలుళ్లు కలకలం రేపింది. వరంగల్ బస్టాండ్ నిర్మాణ పనుల్లో భాగంగా బాంబుల వినియోగించడంతో చుట్టు పక్కల వారు భయాందోళనలకు గురయ్యారు. బస్టాండ్ నిర్మాణ పనుల్లో ఇష్టారీతిన బాంబుల వినియోగించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మిట్ట మధ్యాహ్నం బాంబు పేలుళ్లు జరగడంతో అక్కడే ఉన్న జన సందోహం ఒక్క సారిగా ఉలిక్కి పడ్డారు. మోడల్ బస్ స్టాండ్ పునాది పనుల్లో బాంబు పేల్చడంతో ఎగిరిపడిన రాళ్లు తాత్కాలిక బస్ స్టాండ్ లో నిలిచి ఉన్న భూపాలపల్లి డిపోకు చెందిన బస్సు అద్దాలు ధ్వంసమయ్యాయి. అయితే బస్సులో జనసందోహం ఎక్కువగా లేకపోడంతో త్రుటిలో పెను ముప్పు తప్పింది. అయితే జనం రద్దీగా ఉన్న సమయంలో బాంబులు పేల్చడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్త చేస్తున్నారు. అయితే అక్కడే విధులు నిర్వహిస్తున్న పోలీసులు, అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించడంపం మండిపడుతున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com